RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 28 శనివారం సంపుటి : 28 సంచిక : 303

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- పట్టణంలో వైఎస్సార్సీపీ శ్రేణులతో భారీ నిరసన ప్రదర్శన



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 27):

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసహరించాలని

2లో

## వైసిపి కి రాజీనామా చేసిన మాజీ ఎయంసీ చైర్మన్ గుంటక




- వ్యక్తిగత కారణాల వల్ల అని ప్రకటన
- త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తా
- మీడియా సమావేశంలో గుంటక

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 27):

మాజీ ఎయంసీ చైర్మన్, సీనియర్ వైకాపా నాయకులు గుంటక సుబ్బారెడ్డి, వైసిపి కి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో తన రాజీనామా విషయాన్ని వెల్లడించారు. వ్యక్తి గత కారణాల వల్ల పార్టీ కి రాజీనామా చేస్తున్నట్లు గుంటక సుబ్బారెడ్డి ప్రకటించారు. భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.గుంటక రాజీనామా తో వైకాపా క్యాడర్ లో నిరుత్సాహం నెలకొన్నట్లయింది. కాగా గుంటక సుబ్బారెడ్డి త్వరలో టీడీపీ లో చేరబోతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మీడియా సమావేశంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొనడం తో వారు కూడా వైకాపా కు రాజీనామా చేశారా అనే అనుమానం నెలకొంది.

ఈ రికార్డులతో

# సమస్యలు పరిష్కరించటం నా వల్ల కాదు

- రెవిన్యూ సదస్సు నుండి వెళ్ళిపోయిన తహసీల్దార్
- క్రింది స్థాయి ఉద్యోగి ప్రమేయం తో మెండుగా దిద్దులకు పాల్పడినట్లు ఆరోపణలు
- జిల్లా కలెక్టర్ స్పెషల్ కమిటీ వేయాలి



అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 27): మండలంలో భూముల ఆక్రమణదారులు రోజురోజుకు ఎక్కువైతున్నట్టుగా కనపడుతోంది. భూ అక్రమ దారుల నుంచి భూ యజమానులకు న్యాయం

6లో



# కూటమి ప్రభుత్వం కాదు ఇది...కాటేసే ప్రభుత్వం





- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 27):

రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజలకు మేలు చేకూర్చే ప్రభుత్వం పనిచేయడం లేదని ఇచ్చిన హామీలను మరిచి ఎవరైనా ప్రశ్నిస్తే కూటమి ప్రభుత్వం కాటేసే ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిందని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి పర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. జగనన్న పిలుపుమేరకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఆయన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన వైయస్ఆర్సీపీ శ్రేణులు స్వచ్ఛందంగా పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్నాయి. ముందుగా పట్టణంలోని తాటిపర్తి కార్యాలయం వద్ద నుండి భారీ సంఖ్యలో వైకాపా శ్రేణులు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపర్తి మాట్లాడుతూ ఎన్నికల

2లో

## పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

మొదటి పేజి తరువాయి

డిమాండ్ చేస్తూ మార్కాపురం నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి సమన్వయ కర్త అన్నా రాంబాబు ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ సి పి శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన మార్కాపురం పట్టణం  జవహర్ నగర్ కాలనీలోని వై ఎస్ ఆర్ సి పి కార్యాలయం నుంచి పట్టణం ప్రధాన రోడ్డు గుండా తర్లుపాడు రోడ్డులోని విద్యుత్ కేంద్రం వరకు సాగింది. వైఎస్సార్ సీపీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఆరు నెలలు తిరక్కుండానే ప్రజలను మోసం చేస్తూ కరెంట్ చార్జీలను మోయలేని రీతిలో పెంచిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం మీద ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందనీ,సూపర్ సిక్స్ హామీల పేరిట ప్రచారం చేసుకొని గద్దె నెక్కి హామీలను మరచి, సంక్షేమాన్ని, సంక్షేమ పథకాలను గాలి కొదిలేసి పాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. మరో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాలను, నష్టాలను పరిగణనలోకి తీసుకొని ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఈ ప్రభుత్వం దిగివచ్చి కరెంట్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక విద్యుత్ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో  మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ షంషీర్ అలీబేగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్ , కేపీ కొండారెడ్డి సోదరుడు వెంకటరెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి జవ్వాజి రంగారెడ్డి, నల్లబోతుల కొండయ్య, ఉత్తమ్ కుమార్,కౌన్సిలర్లు కరిముల్లా,కొత్త కృష్ణ,హర్షిత బాబి, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి సమక్షంలో కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 27): మార్కాపురం మాజీ ఎమ్మెల్యే , గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం గిద్దలూరు టౌన్  ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వైసీపీ కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిగాయి.నాగార్జున రెడ్డి  చేతుల మీదుగా కేక్ కట్ చేయించిన వైకాపా నాయకులు, కృష్ణ మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెమలిదిన్నె చెన్నారెడ్డి,కడప వంశీధర రెడ్డి,సిఆర్ఐ మురళి తదితరులు పాల్గొన్నారు.






## వైసిపి కి రాజీనామా చేసిన మాజీ ఎయంసీ చైర్మన్ గుంటక

మొదటి పేజి తరువాయి

సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం తిరిగి తమ పాత పద్ధతి లోనే పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత బాబుకు మాత్రమే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా ట్రూ ఆఫ్ చార్జీల క్రింద కరెంటు చార్జీలను పెంచడమే కాక తాము చేసిన తప్పిదాలను జగనన్న ప్రభుత్వం పై రుద్దటం అందుకు అనుగుణంగా పచ్చ పత్రికలు అదిగో పులి ఇదిగో తోక అన్న రీతిలోప్రచార ఆర్భాటాలు నిర్వహించడం రివాజ్ గా మారిందన్నారు. వాటిని నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. రాష్ట్రంలోని గృహ వినియోగదారులు ప్రస్తుతం పెంచిన కరెంటు చార్జీల భారం మోయలేక అల్లాడుతున్నారన్నారు. వేలాది రూపాయల కరెంట్ బిల్లులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ట్రూ అప్ చార్జీలు ఎత్తి వేస్తామని అవసరమైతే వినియోగదారులే కరెంటు ఉత్పత్తి చేసుకొని అమ్ముకొని ఎలా కూటమి ప్రభుత్వం ప్రస్తుతం పేద ప్రజల నడ్డి విడిచే నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. విద్యుత్ చార్జీలకు సంబంధించి ఇప్పటికే రాష్ట్రంలో 6000 కోట్ల బాదుడు కార్యక్రమం మొదలైంది అన్నారు. జనవరి నుండి 9412.50 కోట్ల పెనుభారాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం సిద్ధమైందని సరాసరిగా 15,485.36 కోట్ల చార్జీలనుపెంచడానికి సిద్ధమైన ఈ ప్రభుత్వానికి పరిపాలన కొనసాగించేందుకు అనర్హత  ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు. అక్టోబర్ లో వచ్చిన కరెంట్ బిల్లులకు నవంబర్ డిసెంబర్ నెలలో వచ్చిన కరెంట్ బిల్లులోని కూటమి ప్రభుత్వ బాదుడు కనిపించడంతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూపాయల వచ్చే కరెంట్ బిల్లు వందల సంఖ్యలో ఉంటున్నాయని ఇది కూటమి ప్రభుత్వానికి అరాచకత్వానికి నిదర్శనంగా మారింది అన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ కుటుంబాలు గతంలో 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఉండేదని  కానీ ప్రస్తుతం 200 యూనిట్ల లోపు వాడుకున్న సరే వేలాది రూపాయలు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం నోటీసులను జారీ చేస్తుందని బిల్లులు కట్టుకుంటే వారి మీటర్లను తొలగిస్తున్నారని,దళిత వాడలలోని దళితులు వారి జీవితాలలో కూటమి ప్రభుత్వంలో చీకట్ల లోకి వెళ్లారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నాడు ఇచ్చిన హామీలను నెరవేర్చు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమేగృహ వినియోగదారులపై మోపిన 15,485.36 కోట్ల రూపాయల చార్జీల బాదుడును వెనక్కి తీసుకోవాలన్నారు. చార్జీల పెంపుదలను నిలిపివేయాలని ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లలోకొనసాగించాలని వ్యవసాయ రంగానికి వెంటనే కనెక్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన  పత్రాన్ని  విద్యుత్ శాఖ అధికారులు నాగేశ్వరరావు,అల్లూరయ్యలకు అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఎయంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, నాయకులు మూర్తి రెడ్డి, ఓబుల్ రెడ్డి,మూడమంచు బాల గురవయ్య,ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి**

అగ్ని న్యూస్,కొనకనమిట్ల (డిసెంబర్ 27):

ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి కోరారు. శుక్రవారం కొనకనమిట్ల మండలంలోని మునగపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గత వైసిపి పాలనలో  మద్యం మాఫియా తో  ప్రజల ఇల్లు ఒళ్ళు హూనం అయ్యాయని  ఇసుక మాఫియా తో  ప్రజలు సొంతింటి కలకు దూరమయ్యారని అదేవిధంగా  రెవిన్యూ దొంగ టాంపరింగ్ లు దొంగఆన్లైన్లోతో  ప్రజలను సొంత భూములు కూడా దూరం చేసిన పాపం వైసిపి నేతలదే అని  అన్నారు. ఇది ఆలోచించిన వీరదట సి యం నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచించి భూ సమస్యలు పరిష్కరించడానికి ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ రోజున నంగనాచి వైసిపి నాయకులు  విద్యుత్ ఛార్జీలు పెంచారని ధర్నాలు చేస్తున్నారని వైసిపి ప్రభుత్వం హయాంలో డిస్కములకు లక్ష 25 వేల కోట్లు అప్పుగా చూపించారని, అదేవిధంగా  వారి హయాంలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన పాపం వైసిపి ప్రభుత్వానిదే అని అదే రకంగా వైసిపి ప్రభుత్వ హయాంలో డిస్కములకు విద్యుత్ ఛార్జీలు పెంచాలని జీవో ఇచ్చారని ఆ జీవోను డిస్కములు ఇప్పుడు అమలు చేస్తున్నాయని వైసీపీ నాయకులకు ఎక్కడ సిగ్గు లేదని విషయం తెలుసుకోకుండా కొత్త ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలకే రోడ్లెక్కి ధర్నాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ రెవెన్యూ సదస్సులో మండల రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, మునగపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# గుమ్మా రాజయ్యకు మదర్ థెరిస్సా మెమోరియల్ పీస్ ఫుల్ అవార్డు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్27):

వికలాంగుల హక్కుల పోరాట సమితిజిల్లా అధ్యక్షులు గుమ్మా. రాజయ్యా కు మదర్ థెరిస్సా మెమోరియల్ పీస్ ఫుల్అవార్డు 2024 ను ఉత్తరప్రదేశ్ కు చెందిన సహారా చారిటబుల్ ట్రస్ట్ తరపున గురువారం ఆన్లైన్ ద్వారా అందజేసినట్లు గుమ్మా రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా వికలాంగులకు చేస్తున్న సేవలను గుర్తించి తనకు అవార్డును అందజేసినందుకు సహారా చారిటబుల్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ చైర్మన్, ప్రెసిడెంట్ డాక్టర్. ఆఖలాక్ అహ్మద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేషనల్ కర్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని ఎంపిక



అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 27):

ఏ పి కర్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ జూనియర్ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నవంబర్ 30 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు కాకినాడలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ బైపిసి విద్యార్థిని పీవీ సిరి కీర్తన ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది. ఈ విద్యార్థిని జాతీయ స్థాయిలో జనవరి 17 నుండి 21 వరకు ఐస్ రింక్ గుల్ మార్గ్, జమ్మూ కాశ్మీర్ లో జరిగే నేషనల్ కర్లింగ్ జూనియర్ బాలుర బాలికల ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సి.తారకనాథ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# అకాల వర్షం వల్ల రైతుకు నష్టం





అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 27):

గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తర్లుపాడు మండలంలోని కారుమానిపల్లె, మీర్జాపేట గ్రామాలలో వరి, మినుము, కంది పంటలను మండల వ్యవసాయాధికారి టి. వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వలన దెబ్బతిన్న పంటల ప్రాథమిక నివేదికలను పై అధికారులకు తెలియజేస్తామని,వరి పొలంలో తడిచిన పనలలో గింజ మొలకెత్తకుండా ఉండటానికి 5% ఉప్పు ద్రావణాన్ని పనలపై పడే విధంగా పిచికారీ చేసుకోవాలని తెలిపారు. మడులలో నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకొని నష్టాన్ని నివారించు కొనచ్చునని సూచించారు. అలానే శనగ పంట లో రబ్బరుపురుగు ఉధృతి ఎక్కువైతే దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం ఎస్ జి, 100 గ్రాములు (లేదా) ఇండాక్సాకార్బ్ 14.5 శాతం 200 మీ.లీ ఎకరాకు పిచికారీ చేసుకొని నివారించుకోవచ్చని తెలిపారు.ఎండు తెగులు కూడా ఎక్కువవుతుందని, నివారణకు కార్బండిజం మంకోజబ్ 300 గ్రాములు (లేదా) హెక్సా కొనోజోల్ 5శాతం, ఎస్సి 400 మీ. లీ ఎకరాకు పిచికారి చేసుకొని నివారించు కొనవచ్చునని తెలిపారు.కంది పంటలలో మరుకా మచ్చల పురుగు (గూడుపురుగు) నివారణకు నొవాల్యురాన్ 10 ఈ సి 120 మీ.లీ (లేదా) ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం ఎస్ జి 100 గ్రాములు (లేదా) ఇండోక్సాకార్బ్ 14.5 శాతం ఎస్ సి, 100 మీ.లీ (లేదా)క్లోరంట్రానిలిప్రోల్ 18.5శాతం ఎస్సి ం లాంబ్డా- సైహలోథ్రిన్ 2.5 ఎస్సి ఈ సి100 మీ.లీ ఎకరాకు పిచికారి చేసుకొనవచ్చునని తెలిపారు.ఈకార్యక్రమంలో వి ఏ ఏ సావిత్రి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ మరణం పట్ల డాక్టర్ ఏలూరి సంతాపం



అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్27):

భారత మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మరణం పట్ల బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. ఏలూరి రామచంద్రారెడ్డి తన సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకుడిగా, ఆర్బీఐ గవర్నర్ గా, ఆర్థిక సలహాదారుగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, భారతదేశ ప్రధానమంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎన్నో పదవులు చేపట్టి ప్రజోపకార కార్యక్రమాలు నిర్వహించారన్నారు. మన్మోహన్ గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త అని వ్యాఖ్యానించిన ఏలూరి.. ఆయన ప్రజలకు మంచి చేయడానికి ప్రయత్నం చేసినప్పటికీ ఆనాడు కొందరు కాంగ్రెస్ నాయకులు సహకరించకపోవడం దురదృష్టకరం అన్నారు. పెద్దపెద్ద ప్రసంగాలు చేయకుండా మితంగా స్పందించాలనే మార్గాన్ని మన్మోహన్ ఎంచుకున్నారని.. వారి మార్గాన్ని కొందరు అనుసరిస్తున్నారన్నారు. ఏడుగురు ప్రధాన మంత్రులతో కలిసి పనిచేసిన అనుభవం మన్మోహన్ ది అని.. ఈ సందర్భంగా ఆయనకు తన నివాళులు అన్నారు ఏలూరి. కాగా అనారోగ్యం కారణంగా మన్మోహన్ సింగ్ గురువారం కన్నుమూసిన విషయం తెలిసిందే.






## కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు




అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్27):

స్థానిక కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య పాల్గొని ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ భారత దేశానికీచేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి బ్యాచ్ అరెస్ట్

### - రెండు కిలోల గంజాయి స్వాధీనం




అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 27):

గిద్దలూరు లోని మొదంపల్లి జగనన్న కాలనీలో గంజాయిని అమ్ముతున్న నలుగురిని గిద్దలూరు పోలీస్ లు అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోని అరెస్టు చేశారు. శుక్రవారం మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ వారి బృందం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు పంపిస్తున్నట్టు మార్కాపురం డిఎస్పి యు.నాగరాజు వెల్లడించారు.

# కొడుకు కాదు కిరాతకుడు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్27): వావి వరసలు మరిచి ఆస్తికోసం పిన్నిని హత్య చేసిన సంఘటన ఎర్రగొండపాలెం మండలంలో జరిగింది. కేవలం ఆస్తి కోసం కొడుకు కిరాతకుడు వలె మారి సొంత పిన్నిని హత్య చేసిన ఘటన కలకలం రేపింది. మార్కాపురం డిఎస్పి యు నాగరాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.మండలం లోని గుర్రపుశాల గ్రామానికి చెందిన సింగారపు సంజీవయ్యకు ఇరువురు భార్యలు. అక్కచెల్లెలను వివాహం చేసుకొని ఉన్నారు. ముందుగా పెద్ద కోటమ్మను వివాహం చేసుకోగా సంతానం కలగడం పోవడంతో ఆమె చెల్లెలు మృతురాలు చిన్నకోటమ్మ (40) ను వివాహం చేసుకున్నారు . అనంతరం పెద్ద కోటమ్మకు సంతానం కలగడంతో తన ఆస్తిని పంచి ఉన్నారు. ఈ క్రమంలో రెండవ భార్యకు సంతానం లేకపోవడంతో తనకు ఉన్న ఆస్తిని మొదటి భార్య కు చెందిన నిందితుడు చెన్నయ్య కు నిత్యం అందజేస్తూనే ఉంది. కానీ నిందితుడు మాత్రం పిన్ని ఆస్తిపై కన్నేసాడు. ఆమె పేరు పై నగదు తో పాటు ఆస్తులు ముఖ్యంగా ఎల్ఐసీలు ప్రస్తుత ప్రభుత్వంలో ప్రమాద భీమాలు ఐదు లక్షలు ఉండడంతో ఆమెను అడ్డు తొలగించుకుంటే నామినీ గా ఉన్న తనకు ఉపయోగకరంగా ఉంటుందని దురుద్దేశంతో హత్య చేయడానికి రచన చేసినట్లు డి.ఎస్.పి తెలియజేశారు. ఈ క్రమంలోనే ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నట్లు ఆయన తెలిపారు. గడిచిన సంవత్సర కాలంగా ఆమెను అడ్డు తొలగించుకుంటే తను లబ్ధి పొందుతానన్న ఆలోచనతో హత్య చేయడానికి చర్యలు చేపట్టాడు. గడిచిన ఆరు నెలల మార్కాపూర్ లోని ఒకరి వద్ద నుండి పొటాషియం సైనైడ్ స్వాధీనం చేసుకొని అవకాశం కోసం ఎదురు చూస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ క్రమంలోనే ఈనెల 21న మృతురాలి ని గ్యాస్ సిలిండర్ కు వేలిముద్రలు వేయాలను నెపంతో మృతురాలిని తీసుకుని వచ్చారని తదనంతరం ముందస్తు ప్రణాళికతో మజా బాటిల్ లో విషం కలిపి హత్య చేశారని ఆయన తెలియజేశారు. మృతురాలు విషం సేవించిన వెంటనే ఇబ్బందులు పడుతున్నా కూడా రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుండి జారిపడి మృతురాలు మృతి చెందినట్లు స్వయంగా తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కానీ పోలీసు వర్గాలు అనుమానంతో పరీక్షలు నిర్వహించగా ఉద్దేశపూర్వకంగానే కేవలం ఆస్తి కోసం నగదు కోసం నిందితుడు రక్త సంబంధాలను వదులుకొని సొంత పిన్నిని హత్య చేసిన విషయం బయట పడిందన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా అతి తక్కువ సమయంలో హత్యను ఆత్మహత్యగా నిందితుడు చేయాలని ప్రయత్నించిన అనుమానంతో రోడ్డు ప్రమాదాన్ని హత్యగా నిరూపించిన సిఐ సిహెచ్ ప్రభాకర్ రావు,ఎస్సై చౌడయ్య, కానిస్టేబుళ్లు పి భాష, అనిల్ కుమార్ లను డి.ఎస్.పి అభినందించారు. నిందితులు ఎన్ని మార్గాలను అవలంబించిన తప్పులు చేస్తే పోలీసు వర్గాలు వాటిని వెలికి తీయడం ఖాయమని ఈ సందర్భంగా డిఎస్పి తెలియజేశారు.

## పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 27):

మండల విద్యాశాఖ అధికారి పి శ్రీనివాసులు శుక్రవారం జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల దేవరాజు గట్టును సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల స్పెషల్ తరగతుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి వందరోజుల స్పెషల్ తరగతులను అన్ని స్కూల్స్ నందుఅమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె రసూల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# జోరావర్ సింగ్,ఫతే సింగ్ ల కుఘన నివాళి



అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్27): పట్టణము స్ప్రింగ్ బోర్డు స్కూల్ లో వీర బాల్ దివస్ కార్యక్రమము పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్య కార్యక్రమంలో పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ వీర్ బాల్ దివస్ డిసెంబర్ 26 జరుపు కుంటారు అని ఇది వీరత్వం,త్యాగం స్ఫూర్తి తో నిండిన రోజు అని ఇది పదవ సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ జీ యొక్క చిన్న కుమారులు సాహిబిజధ, జారావర్ సింగ్ ,సాహిబ్ పతే సింగ్ యొక్క బలిదానం జ్ఞాపకార్థం అని 9.7 సం.రాల వయసు గల ఈ యువ రాకుమారులు తమ విశ్వాసాన్ని విడిచి పెట్టడానికి నిరాకరించి నందుకు సజీవంగా చంపబడ్డారు అని అన్నారు.భారత ప్రభుత్వము ప్రత్యేకంగా ప్రధాని యువ సాహిబాజదా,జొరావర్ సింగ్ ఫతే సింగ్ ల ధైర్య సాహసాలు త్యాగాలను గౌరవించేందుకు వీర్ బాల్ దివస్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ డిసెంబర్ 26 న జాతీయ దినోత్సవంగా ప్రకటించారని వారి అసాధారణ ధైర్యాన్ని స్మరించుకుందాం అని వారి కథను భావి తరాలకు వారి మనసుల లో సజీవంగా ఉంటుంది అని అన్నారు. మీరు అందరూ వారిని స్ఫూర్తి తో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమం లో సీనియర్ నాయకులు కె చంద్ర మోహన్, జిల్లా ఏస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, పట్టణ జి ఏస్ మునగ నూరి రామకృష్ణ, జిల్లా ఒ బి సీ ప్రధాన కార్యదర్శి బాదుల్ల, పట్టణ ఒ బి సి అధ్యక్షులు కొప్పుల నరసింహులు, జిల్లా ఒ బి సి జిల్లా కార్య వర్గ సభ్యులు వీర చక్రము, బిజెపి సీనియర్ నాయకులు మారుతి పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

**- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్27): భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం మన్మోహన్ సింగ్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలిపారు. తన మేధాశక్తితో దేశాన్ని ముందుకు నడిపిన ధీరుడు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది మంది శ్రామికులకు ఉపాధి కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని తెలిపారు. రైతు చదువు కోవాలని ఆకాంక్షించిన మహొన్నత వ్యక్తి అని, వారి మరణం భారతదేశానికి తీరని లోటని అన్నారు. తన ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని అన్ని విధాల అభివృద్ధి ప్రగతి పథంలో పయనింపచేసిన మహనీయుడు మన్మోహన్ సింగ్ అని అభివర్ణించారు. 33 సంవత్సరాల పాటు రాజ్యసభ సభ్యునిగా, 10 సంవత్సరాల పాటు భారతదేశ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా , అనేక ఆర్థిక రంగాల్లో బాధ్యతలు నిర్వహించి, ఆయా పదవులకే వన్నె తెచ్చిన ఆర్థిక మాంత్రికుడు మన్మోహన్ సింగ్ అని కొని యాడారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి కలగాలని అశోక్ రెడ్డి భగవంతుణ్ణి ప్రార్థించారు.



# ఈ రికార్డులతో సమస్యలు పరిష్కరించటం నా వల్ల కాదు

మొదటి పేజి తరువాయి



చేయాల్సిన అధికారులు ఈ సమస్యలను పరిష్కరించలేం అంటూ సమావేశాల నుంచి వెను తిరిగిపోయే పరిస్థితి ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలంలో చోటు చేసుకుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర ప్రజల కోసం వినూత్నమైన విధి, విధానాలతో భూ యజమానిదారులకు, భూ కబ్జాదారుల మధ్య జరిగే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులను మండలంలో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా తర్లుపాడు మండలంలోని కారుమాను పల్లి గ్రామంలో మండలతహసిల్దార్ యు. విజయభాస్కర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సుల కార్యక్రమం నిర్వహించారు.గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులను అడ్డం పెట్టుకొని భూ కబ్జాదారులు వారి ఇష్టం వచ్చినట్లుగా కబ్జా చేస్తున్నారని, కొంతమంది రెవెన్యూ అధికారుల అండదండలతో రెవెన్యూ రికార్డుల బుక్కులలోని పేర్లను తారుమారు చేస్తూ అడ్డగోలుగా కబ్జాదారుల పేర్లు, వారి బంధువుల పేర్లపై రాసుకొని వారి ఇష్టం వచ్చినట్లుగా ఉంటున్న సంబంధించిన రెవిన్యూ అధికారులు పట్టించు కోకపోవడంలో ఆంతర్యం ఏమిటో మాకు తెలియాలంటూ రెవెన్యూ సదస్సులు జరిగే సమావేశం ముందు నిరసన వ్యక్తం చేశారు.తర్లుపాడు మండలం కారుమానుపల్లి రెవిన్యూ ఇలాకాలో సర్వే నంబర్ 77/9 2 ఎకరాల భూమిని ప్రభుత్వం అసైన్ మెంట్ కమిటీ లో షేక్. పూల మహబూభీ కి మంజూరు చేసింది.ఈ భూమి ని గత 4 సంవత్సరాల క్రితం వైసిపీ నాయకుడు పోలేబోయిన.వెంకటేశ్వర్లు తన భార్య అయిన పోలేబోయిన. రవణమ్మ పేరుమీద అక్రమంగా మా పేరును తీసివేసి ఆన్లైన్ ఎక్కించుకున్నారని సమస్యను పరిష్కారం చూపాలని కారుమానుపల్లి రెవిన్యూ సదస్సు లో షేక్. పూల మహబూబీ తన కుటుంబ సభ్యులతో అర్జీ ఇచ్చింది పరిష్కరించాలంటూ అధికారుల ముందు బోరున విలపించారు. ఇలాంటి సమస్యలను పరిష్కారం చూపలేనని తర్లుపాడు మండల తహసీల్దార్ యు. విజయభాస్కర్ మండలం మొత్తం ఇలాంటి సమస్యలే వస్తున్నాయని గ్రామ రెవిన్యూ సదస్సు లోనే సెలవు చీటి రాసి అర్ధంతరంగా కారులో ఎక్కి వెళ్లిపోయారు. మిగిలిన రెవెన్యూ అధికారులు ఏమి చెయ్యాలో తెలియక దిక్కు తోచని స్థితిలో అయోమయంగా సభలో ఉండిపోయారు. దీనితో రెవిన్యూ సభ లో అధికారులకు దిక్కు లేదంటూ మన భూ సమస్యలు పరిష్కరించే అధికారులే కనపడని పరిస్థితుల్లో ఈ మండలం నోచుకుందంటూ రోజురోజుకు భూ కబ్జాదారులు ఎక్కువవుతున్న ఉన్నతాధికారులు మాత్రం ఈ మండల రెవెన్యూ అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.పోలేబోయిన వెంకటేశ్వర్లు అనే వైసిపీ నాయకుడు చెన్నారెడ్డి పల్లి గ్రామ ఇలాకాలో సర్వే నంబర్ 150/2, 156/2, 170/1,186, 69/2 చెన్నారెడ్డి పల్లి గ్రామ ఇలాకాలో ఆఖరికి పశువుల మేతబిడు, ఏడబ్ల్యూ ఎస్ ల్యాండ్ ని కూడా వదల లేదు.సర్వే నంబర్ 282/1 లో 2ఎకరాలు,156/1 లో పశువుల బీడు 24 ఎకరాలు భూమి ని కూడా వదల లేదు. అంతేకాకుండాకారుమానుపల్లి ఇలాకాలో మూర్తయ్య అనే నిరుపేద వ్యక్తిని కూడా వదలలేదు, మండలంలోని మంగళకుంట, తుమ్మలచెరువు గ్రామాలలో తన కుటుంబ సభ్యుల పేర్లతో భూములు ఉన్నాయి.పలుమార్లు కొన్ని దినపత్రికలలో ఇతనిపై కథనాలు వచ్చినప్పటికి ఉన్నత అధికారుల చర్యలు శూన్యం. ఇంతటీ అవినీతికి పాల్పడటానికి క్రింది స్థాయి ఉద్యోగి సహాయం మెండుగా ఉందని బాధితుల ఆరోపణలు. ఇకనైన జిల్లా కలెక్టర్ స్పందించి స్పెషల్ కమిటీ వేసి సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం

సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి





మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)